www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 3 సెప్టెంబర్ 2024
5
తూర్పుగోదావరి





ప్రజాశక్తి దినపత్రిక వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పి.ప్రశాంతి

గోదావరి రైల్వే స్టేషన్‌పై నిర్లక్ష్యం

- హాల్ట్స్ తగ్గడంతో ప్రయాణికుల అవస్థలు
- రాత్రి వేళల్లో భద్రతా కరువే

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గతం ఎంతో ఘనం ప్రస్తుతం దయనీయం అనే మాటకు నగరలోని గోదావరి రైల్వే స్టేషన్ దర్పణం పడుతోంది. గతంలో నిత్యం ప్రయాణికుల రాకపోకలతో ఈ రైల్వే స్టేషన్ సందడిగా ఉండేదని తెలిసిందే. ప్రస్తుతం రైళ్ల హాల్ట్‌లు తగ్గిపోవటతో ఆనాటి పరిస్థితులు కనుమరుగు అవుతున్నాయి. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం నగరం నుంచి విశాఖపట్నం, విజయవాడ వైపు రైళ్లలో ఎక్కువమంది రాకపోకలు సాగిస్తుంటారు. నగర నడిబొడ్డున ఉన్న గోదావరి స్టేషన్ అందిపుచ్చుకున్నట్లు ఉండటంతో గతంలో ఎక్కువ మంది ఇక్కడి నుంచే రైళ్లు ఎక్కేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. ముఖ్యమైన కొన్నింటి హాల్టు లేకపోవటం, మరికొన్ని సమయానుకూలంగా లేకపోవడంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. లేదా వ్యయ ప్రయాసలోర్చి ప్రధాన స్టేషనుకు వెళ్లాల్సి వస్తోంది. గతంలో ఈ స్టేషన్ నుంచి 7 నుంచి 8 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేవారని అంచనా. ప్రస్తుతం ఆ సంఖ్య 1500లకు మించడం లేదు. పుష్కరాలు, ఏటా జరిగే మహాశివరాత్రి వంటి పర్వదినాల్లో గోదావరి ఘాట్లలో స్నానాలు చేసేదుకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే యాత్రికులతో ఈ స్టేషన్ కళకళలాడేది. ప్రధాన రైల్వేస్టేషన్ తర్వాత రాజమహేంద్రవరం నగరం మధ్యలో ఉన్న గోదావరి స్టేషన్‌కు రద్దీ కూడా ఘణనీయంగా ఉండేది. ముఖ్యంగా వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి పాలు, కూరగాయలు నగరానికి తీసుకొచ్చే చిరువ్యాపారులు, చదువుల నిమిత్తం ఉమ్మడి ఉదయ గోదావరి జిల్లాల నుంచి వచ్చే విద్యా ర్థులు, ఉద్యోగులు ఇక్కడి నుంచే పాసింజర్లు రైళ్లలో రాకపోకలు సాగించేవారు. దీంతో ఉదయం. సాయంత్రం వేళ్లలో రద్దీ ఉండేది. అలాంటిది నేడు -కళతప్పి వెలవెలబోతోంది.

రైళ్ల హాల్ట్‌లు క్రమ క్రమంగా కుదింపు

ఈ స్టేషన్‌లో ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లు కేవలం 11 మాత్రమే ఆగుతున్నాయి. గతంలో సుమారు 15 వరకూ ఆగేవి. కాకినాడు, రాజమహేంద్రవరం వైపు నుంచి ఈ స్టేషన్ మీదుగా విజయవాడ వైపు నడిచేవి రోజూ మూడు రైళ్లకు మాత్రమే ఈ స్టేషన్‌లో హాల్ట్ ఉంది. రాజమహేంద్రవరం నుంచి విజయవాడ జంక్షన్ వెళ్లే విజయవాడ ప్రత్యేక రైలు అర్ధరాత్రి దాటిన తర్వాత 1.27 గంటలకు ఇక్కడికి వస్తుంది. కాకినాడ పోర్టు నుంచి విజయవాడ జంక్షన్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ తెల్లవారుజాము 5.44 గంటలకు, రాజమహేంద్రవరంస్టేషన్ నుంచి విజయవాడ జంక్షన్‌కు వెళ్లే విజయవాడ మెము ఎక్స్‌ప్రెస్ రాత్రి 6.30 గంటలకు వస్తుంది. ఈ మధ్యలో గోదావరి స్టేషన్ నుంచి విజయవాడ వైపు వెళ్లే ఏ రైలూ ప్రయాణికులకు అందుబాటులో లేదు. విజయవాడ వైపు నుంచి వచ్చేవి ఎనిమిది రైళ్ళు మాత్రం ఇక్కడ ఆగుతున్నాయి. మచిలీపట్నం నుంచి విశాఖపట్నం జంక్షన్ వెళ్లే విశాఖ ఎక్స్‌ప్రెస్ అర్ధరాత్రి 1.21 గంటలకు, చెంగల్పట్టు జంక్షన్-కాకినాడ పోర్టు వెళ్లే సర్కార్ ఎక్స్‌ప్రెస్ తెల్లవారుజామున 5:18 గంటలకు విజయవాడ జంక్షన్-రాజమహేంద్రవరం మెము ప్రత్యేక రైలు ఉదయం 7.00 గంటలకు, అలప్పుజ ధన్‌బాద్ జంక్షన్ ధన్‌బాద్-బొకారో ఎక్స్‌ప్రెస్ ఉదయం 7.14 గంటలకు, తిరుపతి-కాకినాడ టౌన్ ఎక్స్‌ప్రెస్ 8.30 గంటలకు, గుంటూరు, జంక్షన్-విశాఖపట్నం జంక్షన్ సింహాద్రి ఎక్స్‌ప్రెస్ 11.14, విజయవాడ జంక్షన్- కాకినాడ టౌన్ మెము ఎక్స్‌ప్రెస్ 9.05 గంటలకు, విజయవాడ జంక్షన్- రాజమహేంద్రవరం మేము ఎక్స్‌ప్రెస్ 10.05 గంటలకు ఆగుతున్నాయి.

ప్రయాణికుల భద్రతకూ ఇబ్బందులు

స్టేషన్‌లో ప్రయాణికుల భద్రతకూ ఇబ్బందులు తప్పటంలేదు. తూర్పు వైపు గతంలో ఉన్న బుకింగ్ కౌంటర్ ప్రస్తుతం అందుబాటులో లేదు. దీంతో ప్రయాణికులు టికెట్ల కోసం పశ్చిమ వైపు కౌంటర్‌కు వెళ్లక తప్పడం లేదు. అయితే రాత్రీపగలు తేడా లేకుండా బిచ్చగాళ్లు ప్లాట్ఫామ్‌లపై కాలిబాట వంతెన, సబ్‌వేలలో తిష్ట వేస్తున్నారు. రైల్వే స్టేషన్ ఆవరణను అపరిశుభ్రం చేస్తున్నారు. ఈ స్టేషన్‌లో పార్కింగ్ చేసిన వాహనాల నుంచి పెట్రోల్ దొంగిలించడం పరిపాటిగా మారింది. ఇటీవల స్టాండు ఏర్పాటు చేయడంతో ఈ పరిస్థితిలో మార్పు వచ్చింది. మరో వైపు రాత్రివేళల్లో అసాంఘిక శక్తులకు ఈ స్టేషన్ అడ్డాగా మారింది. రాత్రి వేళల్లో స్టేషన్‌లో దిగి మెయిన్ రోడ్డుకు వెళ్లేందుకు ప్రయాణికులు భయపడుతున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని పోలీసుల గస్తీ పెంచడంతో పాటు ఆ మార్గంలో వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



రాజమహేంద్రవరంలో గోదావరి రైల్వే స్టేషన్

7న మద్యం దుకాణాల బంద్

ప్రజాశక్తి - సీతానగరం

ఈ నెల 7న మద్యం దుకాణాలు బంద్ చేయనున్నట్టు ఎపి బెవరేజెస్ కార్పొరేషన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రకటించారు. సోమవారం సీతానగరంలో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు ఎస్ఐ రామ్ కుమార్‌ను కలిసి బంద్‌కు సహకరించాలని వినతిపత్రం అందజేశారు. వైసిపి ప్రభుత్వం తమను ఇంటర్వ్యూ ప్రక్రియ ద్వారా ఎంపిక చేసిందని అయితే ప్రస్తుతం ప్రభుత్వ మార్పుతో తాము ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎపి నూతన ఎక్సైజ్ పాలసీతో తమకు అన్యాయం జరుగుతుందన్న ఆందోళనతో ఉన్న మద్యం షాపుల ఉద్యోగులు ఒకరోజు మాత్రమే షాపులను మూసివేసి నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించింది. సంఘం పిలుపు మేరకు మండలంలో మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల ఆందోళన వెనుక అసలు కారణం కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం మద్యం షాపులను ప్రైవేటు పరం చేయాలని చూడటమేనని తెలిపారు. గత ప్రభుత్వం తమను డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా నియమించినప్పటికీ, కనీస వేతనం కూడా సమయానికి అందించలేదని తమకి రావాల్సిన పిఎఫ్, ఇఎస్ఐతో పాటు ఒటిలను కూడా ఏజెన్సీలు హరించాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



ఎస్ఐకు వినతిపత్రం అందజేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

కాల్దరి, పాలంగిలో వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వేలివెన్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కాల్దరి, ఉండ్రాజవరం పరిధిలోని పాలంగి గ్రామాల్లో సోమవారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వై.సృజన మాట్లాడుతూ గ్రామంలో కాన్పుకు దగ్గరలో ఉన్న గర్భిణులను పరీక్షించి, వైద్యం, కాన్పు నిమిత్తం తణుకు జిల్లా ఆసుపత్రికి పంపించి, పరిసరాల పరిశుభ్రత కోసం బ్లీచింగ్ చేయించినట్లు తెలిపారు. ఉండ్రాజవరం వైద్యాధికారి డాక్టర్ ఆర్ఎస్ఎస్వి ప్రసాద్ మాట్లాడుతూ వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధులు, దోమల వల్ల కలిగే వ్యాధుల గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో వచ్చే అంటు వ్యాధులు, టైఫాయిడ్, కామెర్లు, వాంతులు, విరోచనాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ ఎం.సుబ్రహ్మణ్యం, సిబ్బంది జిన్నూరి శ్రీనివాస్, కెకె.సుభాషిణి, కాపా నాగరాజు, అనూష , కె.బుల్లి వెంకమ్మ, మహాలక్ష్మి, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



గ్రామంలో బ్లీచింగ్ చేయిస్తున్న వైద్య సిబ్బంది

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఇటీవల పైడిమట్ట గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిపోయిన దేవరపల్లి కిషోర్ కుటుంబానికి జగజ్జీవన్ రామ్ సమాఖ్య డైరెక్టర్ దున్నా దుర్గారావు సోమవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా సమాఖ్య అధ్యక్షులు డి.రమేష్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సాయం అందజేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఎం.వేణు తదితరులు ఉన్నారు.



సాయం అందిస్తున్న సభ్యులు




నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

నేత్రదానంపై పిహెచ్‌సి ఆధ్వర్యాన అవగాహన

ప్రజాశక్తి- గోకవరం

మండల కేంద్రమైన కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ జ్ఞానచంద్ర ఆధ్వర్యంలో కంటి వైద్యులు సిహెచ్.ఆనందరావు పర్యవేక్షణలో సోమవారం 39వ జాతీయ నేత్రదాన వారోత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అనేక లక్షల మంది కార్నియా అంధత్వం వల్ల చూపు పోయి బాధ పడుతున్నారని తెలిపారు. అటువంటి వారికి మన మరణం అనంతరం నేత్రదానం చేస్తే వారికి నల్ల గుడ్డు మార్పిడి వల్ల తిరిగి చూపును పొందవచ్చు అని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడం సంప్రదాయంగా తీసుకోవాలని కోరారు. నరసాపురానికి గ్రామానికి చెందిన మారిశెట్టి నాగేశ్వరరావు తన నేత్రాలను దానం చేస్తానని పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.లక్ష్మీకాంతం సుబ్రమణ్యం, ఝాన్సీ లక్ష్మి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళి

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా పలుచోట్ల వైసిపి నాయకులు సోమవారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

గోకవరం మండల కేంద్రమైన గోకవరంలో ఎంపిపి సుంకర శ్రీవల్లి, వీరబాబు ఆధ్వర్యంలో మాజీ మంత్రి తోట నరసింహం గోకవరం పాత బస్టాండ్ వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో బడుగు, బలహీన వర్గాలు నిరుపేదలకు ఎన్నో ఉపయోగకరమైన సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్‌దేనని తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీరామ్‌జీ, వైసిపి నాయకులు దాసరి చినబాబు, వరసాల ప్రసాద్, గుల్లా ఏడుకొండలు, మడికి మైనర్ బాబు, గోకాడ చిట్టిబాబు, బదిరెడ్డి రాంబాబు, బత్తుల శ్రీను, రైతు జోగేశ్వరరావు, తోలేటి రాంప్రసాద్, నరాలశెట్టి నరసయ్య, అక్షింతల రాజా, బిజ్జి రాజు, ఉంగరాల అదివిష్ణు, బత్తుల నానాజీ, కె.సుమంగళి పాల్గొన్నారు.

తాళ్లపూడిలో పలు గ్రామాల్లో వైసిపి శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. గజ్జరం గ్రామంలో సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు ఆధ్వర్యంలో, వేగేశ్వరపురంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, పెద్దేవంలో సర్పంచ్ టి.వెంకట్రావు, ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, మలకపల్లిలో కుంటముక్కల కేశవ నారాయణ, అన్నదేవరపేటలో మేణి బ్రదర్స్, పిట్టా శ్రీను ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

సీతానగరం మదర్ థెరిసా సెంటర్‌లో డాక్టర్ బాబు ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంటాశ్రీను, పెందుర్తి దేవదాసు, తోటలో రాజా, ద్వారంపూడి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకుడు రంగాశ్రీను, మట్ట వీరభోగ వసంతరావు పాల్గొన్నారు.

గోపాలపురం మాజీ హోమ్ మంత్రి తానేటి వనిత గోపాలపురం చెక్ పోస్ట్ సెంటర్‌లో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలు వేశారు. అనంతరం నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు.



గోపాలపురంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి తానేటి వనిత



రాజమహేంద్రవరంలో ఎల్ఐసి వారోత్సవాలు

జీవిత బీమా వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం, గోకవరం

ప్రజల నమ్మకం, ఆదరణతోనే జీవిత బీమా సంస్థ 68 వసంతాలు విశేష సేవలు అందిస్తూ ముందుకు సాగుతోందని జీవిత బీమా సంస్థ సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.సంధ్యారాణి అన్నారు. సోమవారం ఉదయం స్థానిక మోరంపూడిలోని జీవిత బీమా సంస్థ ప్రధాన కార్యాలయంలో జీవిత బీమా వారోత్సవాల సందర్భంగా ఎల్ఐసి పతాకాన్ని సంధ్యారాణి ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ జీవిత బీమా సంస్థ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద సంస్థగా అభివృద్ధి చెందడానికి పాలసీదారులకు అందిస్తున్న నాణ్యమైన సేవలే కారణమన్నారు. రాజమండ్రి డివిజన్ సౌత్ సెంట్రల్ జోన్‌లో ప్రథమ స్థానంలో నిలవడానికి సహకరించిన ఏజెంట్లు, డెవలప్మెంట్ ఆఫీసర్లు, సిబ్బందికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మెరుగైన సేవలు అందిస్తూ జీవిత బీమా సంస్థను అభివద్ధి పథంలో నడపడానికి ఎల్ఐసి కుటుంబం కృషి చేయాలని సంధ్యారాణి కోరారు. మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ త్వరలో అమలులోకి రానున్న మహిళల ప్రత్యేక ఏజెన్సీలు కూడా సంస్థ అభివృద్ధికి సహకరిస్తాయని అన్నారు. భీమవరం ఉత్సవాల సందర్భంగా వైద్య శిబిరాలు వాక్ ఫర్ హెల్త్ ఆర్గాన్ డొనేషన్‌పై అవగాహన పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు ఉద్యోగులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సియారం మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు ఎం.కోదండరామ్, గుబ్బల రాంబాబు, ప్రసాద్, సాయి శ్రీనివాస్, శ్రీనివాస్, గన్నయ్య కిషోర్, సుబ్బరాయశాస్త్రి, నాగబాబు, విశ్వేశ్వరరావు, పాల్గొన్నారు.

గోకవరం మండల కేంద్రంలో ఎల్ఐసి కార్యాలయంలో వేడుకలను బ్రాంచ్ మేనేజర్ కె.విద్యాసాగర్ ప్రారంభించారు. ఈ ఉత్సవాలు 5 రోజులు సంస్థలో పనిచేసే పిల్లలకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేస్తామని తెలిపారు. సుదీర్ఘ సేవలందించిన స్వరాజ్యలక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎబిఎం.విజయ్ కోటేశ్వరావు, ఎలిపే శ్రీనివాస్, మురళి, ఎం.రవీంద్ర, రాధాకృష్ణ, లీలా కృష్ణ, చంద్రమౌళి, బాలాజీ, నాగారపు నాగరాజు, చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా, కరిబండి నాగేశ్వరరావు, పడమటి నాగేశ్వరరావు, తాటికొండ సుబ్రహ్మణ్యం, కరిబండి విష్ణు, మసిముక్కుల రామకృష్ణ, అడపా శివరామకష్ణ, కె.సుమంగళి, గోలి బాబ్జి, మెప్పెల్లి జయరాజు పాల్గొన్నారు.

గోపాలపురం అభివృద్ధికి కృషి చేస్తా

ప్రజాశక్తి గోపాలపురం

నియోజకవర్గంలో వెనకబడి ఉన్న గోపాలపురంను అభివృద్ధి చేసి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు హామీ ఇచ్చారు. సోమవారం గోపాలపురంలోని లక్ష్మీ గణపతి గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఉప్పరగూడెంలో రూ.15 లక్షల నిధులతో ఎంపిపిఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వెంకటరాజు మాట్లాడుతూ లక్ష్మీ గణపతి గౌడ సంఘం కమ్యూనిటీ హాలుకు అన్నమరెడ్డి గంగరాజు, కాంతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు అన్నమరెడ్డి సుబ్బయ్య రూ.లక్ష విరాళం అందించడం అభినందనీయమన్నారు. దాత అన్నమరెడ్డి సుబ్బయ్యను ఆయన ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలోనే గోపాలపురం అభివృద్ధిలో చాలా వెనకబడి ఉందన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఉండాల్సిన వసతులు, అభివృద్ధి లేదన్నారు. గోపాలపురంను అన్ని విధాలా అభివద్ధి చేస్తామని తెలిపారు. ఇప్పటికే రూ.కోటి నిధులు గోపాలపురానికి కేటాయించినట్లు తెలిపారు. ఐదేళ్లలో గోపాలపురంను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. డిగ్రీలు, ఇంజినీరింగ్ చదివిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రైవేట్ పరిశ్రమలు, ఫ్యాక్టరీలో నెలకొల్పేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ, యంత్రప్రగడ మంగారావు, జేష్ట శ్రీనివాసరావు, గద్దె హరిబాబు, విల్లూరి రాంబాబు, కాట్రగడ్డ సురేష్, కూనపోము ప్రసాద్ బాబు, కొడవటి గంగరాజు, కొడవటి చినవెంకటేశ్వరరావు, వడ్లమూడి రమేష్, జ్యేష్ఠ శ్రీధర్ పాల్గొన్నారు.



కాంపౌండ్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంఎల్ఎ మద్దిపాటి

ఘనంగా పవన్ కల్యాణ్ పుట్టిన రోజు

జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను సోమవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉండ్రాజవరం వేలివెన్నులో నిడదవోలు మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు ఇంటి వద్ద పుట్టినరోజు వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి నూతన వస్త్రాలను బహూకరించారు, మొక్కలు నాటారు.



రాజానగరం దివాన్‌చెరువులో మొక్కలు పంపిణీ చేస్తున్న నేతలు

చాగల్లు కలవలపల్లిలో కొవ్వూరు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వర రావు మొక్కలు నాటారు. కరుటూరు సతీష్, అబ్బూరి సీతారాములు, దొంగ రామకృష్ణ, చల్లా చంద్రరావు, గాయత్రి వెంకటేశ్వరరావు, రామాంజనేయులు, ఉప్పులూరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి జనసేన పార్టీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ ఎంఎల్ఎ పివి.రామారావు గజ్జరం గ్రామంలో పూలపల్లి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. సిహెచ్.బంగార్రాజు, అల్లూరి విక్రమాదిత్య మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

గోకవరంలో జనసేన పార్టీ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్, పదిలం మురళి, దోసపాటి సుబ్బారావు, మిరియాల గాంధీ, చల్లపల్లి దుర్గాప్రసాద్, మహిపాల పాండురాజు, తమటపు కన్నబాబు, నక్కా కామరాజు, అలమండ శివాజీ, మహిపాల గణేష్, ఉంగరాల శివాజీ పాల్గొన్నారు.

సీతానగరం మండలంలో తోట పవన్ కుమార్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

నల్లజర్ల దూబచర్లలో రక్తదాన శిబిరాన్ని గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకట్రాజు ప్రారంభించారు. ప్రకాశరావుపాలెంలో మహిళలకు చీరలు పంచారు. యద్దనపూడి బ్రహ్మరాజు, యలమాటి శ్రీనివాసరావు, పసుమర్తి సతీష్, జమ్ముల వీరవెంకట సతీష్, సర్పంచులు కొత్తూరి జాన్ విక్టర్ బాబు, అచ్యుత సత్యనారాయణ, తాడి గడప బాలయ్య పాల్గొన్నారు.

కడియం బుర్రిలంకలో చిరు సేవా సమితి అధ్యక్షుడు గెడ్డం శివ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 250 మంది రక్తదానం చేశారు.

గోపాలపురం జగన్నాథపురంలో వేములపల్లి సచ్చిదానందం, వివేకానందం, కాట్రగడ్డ సురేష్, పోసిన గణపతి, వంగా జగపతి, కుసుమంచి నాగ నరేష్, బండి వెంకన్న, పెనుబోయిన కిషోర్, గుర్రాల శీను పాల్గొన్నారు.

రాజానగరం దివాన్ చెరువు పంచాయతీలో కూటమి నాయకులు రెడ్డి రమణ, వై.శ్రీను, వేల్పూరి శ్రీను, కుమార్, మహేష్, శివ, కోటి, రఘు మొక్కలు పంపిణీ చేశారు.



ఉండ్రాజవరంలో చీరలు పంపిణీ చేస్తున్న మంత్రి దుర్గేష్

హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కడియం

సీజనల్ జ్వరాలు పెరుగుతున్న నేపథ్యంలో మండలంలోని కడియం, కడియపులంక పిహెచ్‌సిల పరిధిలోని గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం కడియం, కడియపులంక లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. కడియం బాలికల వసతి గహ విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రెండు శిబిరాల్లో సుమారు 110 మందికి పరీక్షలు నిర్వహించి, జ్వరంతో బాధపడుతున్న సుమారు 20 మందికి డెంగ్యూ, మలేరియా టెస్ట్‌లు చేశారు. అనంతరం మందుల పంపిణితో పాటు అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్.ఎన్.నాగసాయి మౌర్య, డాక్టర్ జి.స్వరూప పాల్గొన్నారు.

విజయవాడకు ఆహార పొట్లాల తరలింపు

ప్రజాశక్తి-చాగల్లు

విజయవాడ వరద బాధితులకు ఆహార పొట్లాలను రవాణా చేస్తున్న వాహనాన్ని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వర రావు సోమవారం జెండా ఊపి తరలించారు ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ బాధితులకు పంపిణీ చేయడానికి నియోజవర్గంలో మండలానికి 2000 ఆహార పొట్లాల చొప్పున తయారు చేసి పంపించినట్టు తెలిపారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. మహిళా సమాఖ్య ఎపిఎం మంగయమ్మ, తహశీల్దారు ఎం.మేరికమ్మ, టిడిపి నాయకులు ఆళ్ల హరిబాబు, కరుటూరు సతీష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలోని అమ్మణమ్మ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న నేదూరి చల్లారావు(40) స్థానిక దురా ప్రసాద్ పాఠశాల సమీపంలో పొదల్లో అనుమనాస్పద స్థితిలో మృతి చెందాడు. స్థానికుల ఇచ్చిన సమాచారంతో ఎస్ఐ మూర్తి సిబ్బందితో సంఘటనా ప్రాంతానికి చేరుకుని పంచానామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ మూర్తి తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రతిపాడు శివారు ధర్మవరం జాతియ రహదారిపై సోమవారం గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. తీవ్ర గాయాలతో ఉన్న వ్యక్తిని అంబులెన్స్ లో ప్రత్తిపాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించాడని సిఐ సూరిఅప్పారావు తెలిపారు. సుమారు 45 నుంచి 50 సంవత్సరాలు మధ్య వయసు కలిగిన మృతుని వంటిపై నీలం గళ్ళ లుంగీ, తెలుపు బూడిద రంగు గీత షర్టు ధరించి ఉన్నాడన్నారు. ఆచూకీ తెలిసినవారు 9440796530, 9440796570, 08868 246733 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

చోరీ కేసులో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-చాగల్లు

బంగారం చోరీ కేసులో సోమవారం చాగల్లు సుగర్ ఫ్యాక్టరీ ప్రాంతంలో కొవ్వూరు సిఐ పి.విజయబాబు ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి బంగారం రికవరీచేసి నిడదవోలు కోర్టుకు హాజరు పరచగా మేజిస్ట్రేట్ వారికి 14 రోజులు రిమాండ్ విధించినట్టు ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. గత నెల 28న పసివేదల నుంచి నెలటూరు వైపు ఉదయం ఒక మహిళ వాకింగ్ చేస్తుండగా వీరు ఆమె మెడలో ఉన్న బంగారం గొలుసు దొంగిలించుకు పోయిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - రావులపాలెం

మండల కేంద్రం కొత్త కాలనీ లో పేకాడుతున్న అయిదుగురు యువకులను అరెస్టు చేసినట్లు సిఐ జేమ్స్ రత్న ప్రసాద్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. కొత్తకాలనీ ప్రభుత్వ పాఠశాల సమీపంలో పేకాఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు అయిదుగురు యువకులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.700 నగదును స్వాధీనం చేసుకొని అరెస్టు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఇంటి సరిహద్దు విషయంలో ఒక మహిళతో గొడవపడి కొట్టి గాయపరిచిన వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం మండలంలోని బొబ్బర్లంక గ్రామానికి చెందిన జల్లి నాగమణి కి వివాహం అయ్యింది. ముగ్గురు అమ్మాయిలు సంతానం. భర్త అనారోగ్య కారణంగా ఇంటి వద్ద ఉంటున్నాడు. వీరి ఇంటి పక్కనే ఉంటున్న జల్లి సత్యనారాయణ, జల్లి చంద్రశేఖర్ జల్లిమంగాదేవి, జల్లి రమేష్ లు ఇంటి సరిహద్దు వివాదం కారణంగా తరచూ గొడవ పడుతున్నారు ఈ నేపథ్యంలో సోమవారం నాగమణితో గొడవపడి దుర్భాషలాడి కొట్టి గాయపరిచారు. ఆమెకు గాయాలవడంతో కొత్తపేట ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతోంది. ఆసుపత్రి నుండి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాసు తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఒక వ్యక్తి అదృశ్యమైన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని మెర్లపాలెం గ్రామానికి చెందిన ముత్యాల సుబ్బలక్ష్మికి అదే గ్రామానికి చెందిన శ్రీనుతో వివాహం అయ్యింది. వీరికి ఒక కుమార్తె సుబ్బలక్ష్మి భర్త శ్రీను(31) కూలి పని చేసుకుంటూ భార్యా బిడ్డలను పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో గత నెల 19న ఉదయం కూలి పనికి వెళ్లిన భర్త శ్రీను సాయంత్రం అయినప్పటికీ ఇంటికి తిరిగి రాలేదు. చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు బంధువులు ఇంటి వద్ద వెతికినప్పటికీ అతని ఆచూకీ లభ్యం కాకపోవడంతో సోమవారం శ్రీను భార్య సుబ్బలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

ఐదు లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అదుపులో తీసుకున్న సంఘటన మండలంలోని ఉచ్చిలి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసు వివరాలు ప్రకారం నాటు సారా విక్రయించడానికి తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ కి తన సిబ్బందితో ఉచ్చిలి గ్రామం సెంటర్ లో సోమవారం సాయంత్రం ఒక వ్యక్తిని అదుపులో తీసుకుని అతని వద్ద నుండి 5 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకున్నాడు. నిందితుడిపై కేసు నమోదు చేసి కొత్తపేట కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని బలరామపురంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో సర్పంచ్ పైల సీత, ఎంపిటిసి సభ్యులు సోమరౌతు రవి, ఎస్ఎంసి ఛైర్మన్ అర్జున్‌రావు మొక్కలు నాటారు. క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పైల నాయుడు, సాంబమూర్తి, మాజీ సర్పంచ్ పైడ్రాజు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

కీర్తిశేషులు వైఎస్.రాజశేఖర్ రెడ్డికి సమాచార శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. స్థానిక నల్లచెరువు సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కందవల్లి రామకృష్ణ, ఎస్‌పి రాజశేఖరన్, సిఐ షణ్ముగం, ట్రాఫిక్ ఎస్ఐ నూకరాజు, భగవాన్, కెఎల్‌వి.ప్రసాద్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ ఉంటేనే వైద్యం అందిస్తారా?

ప్రజాశక్తి - సామర్లకోట

ఆసుపత్రికి వచ్చిన రోగుల వద్ద సెల్‌ఫోన్ ఉంటేనే వైద్యం అందిస్తారా? అని కౌన్సిలర్ నేతల హరిబాబు వైద్య సిబ్బందిని నిలదీశారు. ఒపి చీటీల కోసం రోగులు ఇబ్బంది పడుతున్నట్లు వచ్చిన సమాచారంతో కౌన్సిలర్ నేతల హరిబాబుతోపాటు, వైసిపి నాయకులు గంగిరెడ్డి కృష్ణమూర్తి, పాలిక చంటిబాబు సోమవారం సిహెచ్‌సికి చేరుకున్నారు. దీనిపై రోగుల ఇబ్బందులను వైద్య సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. రోగాలతో ఆసుపత్రికి వచ్చే వారిని ఆన్‌లైన్ పేరుతో గంటల తరబడి లైన్లలో ఉంచడాన్ని ఆయన తప్పుబట్టారు. సెల్‌ఫోన్ ఉంటేనే ఒపి చీటీ రాస్తామని సిబ్బంది చెప్పడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సెల్‌ఫోన్ లేని రోగుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సిబ్బందికి, కౌన్సిలర్‌కు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీనిపై వైద్యాధికారి డాక్టర్ పి.అమల వివరణ ఇచ్చినా ఈ పద్ధతిని పక్కన పెట్టి పాద పద్ధతిలోనే చీటీలను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై వైద్యాధికారి మాట్లాడుతూ సెల్‌ఫోన్ లేకపోతే వైద్య సేవలకు నిరాకరిస్తున్నామనడంలో వాస్తవం లేదన్నారు. అభా ఐడి జెనరేట్ ద్వారా రోగుల ఓపి నమోదు జరుగుతుందని, అన్ని ఆసుపత్రిల్లోనూ ఈ పద్ధతి కొనసాగుతుందన్నారు. ఈ రిజిస్ట్రేషన్ చేసే క్రమంలో కొంత సమయం పడుతుండటం వల్ల ఇబ్బందులు ఉన్నాయన్నారు. అంతేతప్ప సెల్‌ఫోన్ లేకపోతే వైద్యం చేయమనే రీతిలో ప్రచారం చేయడం సరికాదన్నారు.

ముంపు ప్రాంతాల్లో ఎంఎల్ఎ దివ్య పర్యటన

ప్రజాశక్తి - కోటనందూరు


పడవపై వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎంఎల్ఎ దివ్య

నాలుగు రోజుల నుంచి విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల తాండవ, పంపా రిజర్వాయర్‌లోకి ఎగువ ప్రాంతాల నుంచి వర్షపు నీరు వచ్చి చేరడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయంగా మారాయి. పంపా, తాండవ రిజర్వాయర్ల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో తుని, తొండంగి, మండలాల్లో పలు ప్రాంతాలు ముంపు భారిన పడ్డాయి. తాండవ రిజర్వాయర్‌ను ఆనుకుని ఉన్న రెల్లి కాలనీ వరదనీటితో మునిగిపోయింది. తొండంగి మండలంలో జిల్లేడుపాడు, పెనుమళ్ళపురం, ఆవలధారపాడు గ్రామాల్లో పలు గృహాలతోపాటు, వరి పంట పొలాలు మునిగిపోయాయి. దీంతో సోమవారం ఎంఎల్ఎ యనమల దివ్య ఆయా ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితులను ఓదార్చారు. వరి పొలాలను పరిశీలించారు. వరద బాధితులకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆమె ఆదేశించారు. మునిగిపోయిన వరి పంటల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పూర్తి స్థాయి నివేదికను రూపొందించాలని రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యనమల రాజేష్, మోత్కూరు వెంకటేష్, చింతమనేని అబ్బాయి, ఇనిగంటి సత్యనారాయణ, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.


గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ వనమాడి

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే మేలు

ప్రజాశక్తి - కాకినాడ

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే సురక్షితమని ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో విబివిఆర్ ఛారిటబుల్ ఫౌండేషన్, ఎపి స్టేట్ శాస్త్ర సాంకేతిక మండలి రూపొందించిన గోడపత్రిక ను ఆయన ఆవిష్కరించారు. మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే సురక్షితమని అన్నారు. ప్లాస్టరాఫ్ పారిస్‌తోను, రసాయనిక రంగులద్ది తయారుచేసిన ప్రతిమలైతే నీటికాలుష్యానికి కారణం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఎంఎస్ఎన్ చారీటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ జి.సాయినందకుమార్, కో-ఆప్షన్ మెంబర్ పి.లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

సిసి రోడ్లను నాణ్యతతో నిర్మించాలి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి


సిసి రోడ్డు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎంఎల్‌సి

నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లను నాణ్యతతో నిర్మించాలని ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, ఎంఎల్‌సి పి.హరిప్రసాద్ ఆదేశించారు. సోమవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉప్పాడ ప్రధాన రోడ్డు నుంచి ఎస్‌సి పేటకు వెళ్లే మార్గంలో చేపట్టే రూ.36 లక్షలతో నిర్మించే సిసి రోడ్డుకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పూర్తి నాణ్యతతో నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చేపట్టిన నిర్మాణాలను సంబంధిత శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే వాకతిప్ప, ఉప్పాడ, మూలపేట, కొత్త మూలపేట గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం జనసేన ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్, మురాలశెట్టి సునీల్, సానా నాగు, ధనబాబు, బుజ్జి, ఉమ్మడి జాను, ఎంపిడిఒ నారాయణరావు పాల్గొన్నారు.

హుస్సేన్‌పురం అభివృద్ధికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - సామర్లకోట

హుస్సేన్‌పురం గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సోమవారం హుస్సేన్‌పురం గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడారు. హుస్సేన్‌పురం గ్రామంలో రూ.30 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే పెద్దాపురం నియోజక వర్గానికి రూ.20 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామంలో రానున్న రోజుల్లో రెండు దేవాలయాల అభివృద్ధి, ఒక ప్రధాన రహదారి నిర్మాణం, ఎస్‌సి పేటలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, షెల్టర్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.

125 ఎకరాల్లో నీట మునిగిన పంట

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని 125 ఎకరాల వరి పంట నీట మునిగింది. మండలంలోని తిరుమలి, ఎర్రవరం గ్రామాల్లో నీట మునిగిన వరి పంటను మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి సోమవారం సందర్శించి రైతులకు తగు సూచనలు చేశారు. వరి పంట ప్రస్తుతం నాట్లు వేసి 20-40 రోజులు అయినందున వీలైనంత తొందరలో నీరు బయటికి పోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాలుగు రోజులు పైబడి నీరు నిల్వవుంటే నష్ట తీవ్రత అధికమయ్యే ప్రమాదం ఉందన్నారు. పంట పిలకలు కట్టే దశలో ఉంటే నీరు తీసిన వెంటనే ఎకరాకు 20 కిలోల యూరియా, 20 కిలోల న్యూ రేట్ ఆఫ్ పటాస్ వేయాలన్నారు. ఈ వాతావరణంలో ఆశించే తెగుళ్ల నివారణకు లీటర్ నీటికి 2 గ్రాముల కార్బెండిజం, మాంకోజెబ్ కలిపి పిచికారీ చేయాలన్నారు. అవకాశముంటే డ్రోన్ ద్వారా పిచికారి చేస్తే ప్రయోజనం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ పర్యటనలో బస మహాలక్ష్మి, మైరాల కనకారావు, రైతులు చిలకమర్తి సుబ్రమణ్యం, తోట లోవబాబు పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోల్‌కత్తా వైద్యురాలిపై జరిగిన ఘాతుకంపై మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో తాళ్లరేవు సంతపేట సెంటర్ నుంచి చెరువుగట్టు సెంటర్ వరకూ ర్యాలీ జరిగింది. చెరువుగట్టు సెంటర్లో కొవ్వొత్తులు వెలిగించి వైద్యురాలి ఘటన పట్ల శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్‌సాగర్, దడాల సాల్మన్ రాజు, బీర జార్జిముల్లర్, పంపన ప్రసాద్, ప్రజా ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు పాల్గొన్నారు.

గుడివాడలో ప్రత్యేక వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

విష జ్వరాల నేపథ్యంలో సోమవారం మండలానికి చెందిన గుడివాడలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి జ్వర పీడితులను గుర్తించి వారిని వైద్య శిబిరానికి తరలించి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజీవ్ జోయల్, ఎఎన్ఎం వెంకటలక్ష్మి, ఆశా వర్కర్లు విజయ, శాంతకుమారి, చక్రవేణి, టిడిపి నాయకులు గోపాలకృష్ణ, సిహెచ్ సత్యనారాయణ, బుజ్జి పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఆదిత్య విద్యార్థులు

ప్రజాశక్తి - గండేపల్లి



మొక్కలను పంపిణీ చేస్తున్న ఆదిత్య ప్రతినిధులు

ఆదిత్య యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సూరంపాలెం గ్రామంలో సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి వృక్షాలుగా పెంచేలా గ్రామస్తులకు అవగాహన కలిగించాలని అన్నారు. వైస్ ఛాన్సలర్. డాక్టర్ ఎంబి.శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను ప్రతి విద్యార్థి బాధ్యతగా తీసుకుని మొక్కలు నాటాలన్నారు. డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ డోలా సంజయ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సంఘ సేవను అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ వి.సత్యనారాయణ, డాక్టర్ బిహెచ్‌వి.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ పిఒలు బి.రాంబాబు, ఐవి.ఆంజనేయులు పాల్గొన్నారు.

ఉత్సవ మండపాలకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి - పెద్దాపురం


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ సీతారామారావు

డివిజన్ పరిధిలో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటుచేసే గణపతి నవరాత్రి ఉత్సవ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి అని ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులతో గణపతి మండపాల ఏర్పాటుపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలలో ఏర్పాటు చేసే అన్ని కార్యక్రమాలు ముందుగా అధికారులకు తెలియజేయాలన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక తహశీల్దార్ వెంకటలక్ష్మి, సిఐ టి.క్రాంతికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎంఎల్ఎ పర్యటన

ప్రజాశక్తి - శంఖవరం


వరద ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ సత్యప్రభ

గత మూడు రోజులుగా కురిసిన వర్షాలతో ముంపునకు గురియైన ప్రాంతాలను ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ సోమవారం పర్యటించారు. మండలంలోని కత్తిపూడి, గాబు వారి చెరువు ప్రాంతాలను ఆమె పరిశీలించారు. నిల్వ ఉన్న నీటిని దిగువకు పారేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

సత్యదేవుని హుండీ ఆదాయం రూ.1.64 కోట్లు

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయం హుండీల లెక్కింపు ద్వారా రూ.1,64,18,601 ఆదాయం వచ్చిందని దేవస్థానం అకౌంట్స్ విభాగం అధికారి అనకాపల్లి ప్రసాద్ తెలిపారు. సోమవారం రత్నగిరిపై నిత్య కల్యాణ మండపంలో ఇఒ కె.రామచంద్రమోహన్, ఛైర్మన్ ఐవి.రోహిత్‌ల సమక్షంలో అధికారులు వివిధ హుండీల కానుకలను లెక్కించారు. ఈ లెక్కింపులో నగదుతోపాటు, 44 గ్రాముల బంగారం, 880 గ్రాములు వెండి, వివిధ దేశాలకు చెందిన కరెన్సీ లభించినట్లు ఆయన తెలిపారు.



తిరుమల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విజయవాడ వరద బాధితులకు సహాయం

వరద బాధితులకు 'తిరుమల' సాయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విజయవాడ నగరమంతటా మునిగిపోవడంతో వరద బాధితులకు 4000 బిర్యానీ ప్యాకెట్లు, పెరుగు అన్నం, వాటర్ ప్యాకెట్లు పంపిస్తున్నట్టు తిరుమల విద్యాసంస్థల డైరెక్టర్ నున్న సరోజినీ దేవి తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ ఆకలితో ఉండకూడదని తిరుమల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. రేపు మరో 10000 మందికి ఆహార పొట్లాలను సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్ బాబు, ప్రిన్సిపల్ యు.శ్రీహరి పాల్గొన్నారు.

గెయిల్ ఆధ్వర్యంలో...

రాజమండ్రి గెయిల్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలలో 40 వేల బిస్కెట్ ప్యాకెట్లను జిల్లా అధికారుల ద్వారా పంపిణీ చేసేందుకు గెయిల్ ఇండియా లిమిటెడ్ అధికారులు సిద్ధం చేసినట్లు తెలిపారు.

చవితి ఉత్సవ జాగ్రత్తలపై అవగాహన

ప్రజాశక్తి - సీతానగరం


దరఖాస్తులు అందజేస్తున్న తహశీల్దార్ శ్రీనివాస్

వినాయ చవితి ఉత్సవ జాగ్రత్తలపై ఉత్సవ కమిటీలతో ఎస్ఐ రామ్ కుమార్ సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. తహశీల్దారు శ్రీనివాస్ మాట్లాడుతూ వినాయక మండపాలు ఏర్పాటు చేయాలను కుంటున్నవారికి రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో విధానం అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపరాఉ. గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి ప్రజలకు అన్ని రకాల అనుమతులు మంజూరును సులభతరం చేసిందని తెలిపారు.

ఎంపిటిసి సభ్యునికి మాతృవియోగం

ప్రజాశక్తి-మామిడికుదురు

వైసిపి నాయకుడు మాజీ ఎంపిటిసి సభ్యుడు యాంద్ర వీరబాబు మాతృమూర్తి సూర్యకాంతం(60) సోమవారం మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు ఆమె మృతికి మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి, ఎంపిపి కుసుమ వనజ కుమారి, జెడ్‌పిటిసి సభ్యుడు కశిరెడ్డి అంజిబాబు, జక్కంపూడి వాసు, తులా గోపాలకృష్ణ, కాంద్రేగుల బాబి తదితరులు సంతాపం తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

గ్రామాల్లో వన మహోత్సవం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని గ్రామాలలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఆత్రేయపురం గ్రామ సర్పంచ్ జి.సుధ ఆధ్వర్యంలో ఎంపిడిఒ నాతి బుజ్జి, తహశీల్దార్ రాజేశ్వరరావు, వన మహోత్సవ కార్యక్రమములో పాల్గొని స్వదేశీ మొక్కలు నేరేడు, చింత, మారేడు మొదలగు రకాలైన మొక్కలు నాటారు. ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రకతిని, చెట్లను చూసి జీవితాన్ని మలుచుకోవాలని తెలిపారు. ఓ చిన్న విత్తనం నెమ్మదిగా ఎదుగుతూ మహా వక్షం అవుతుందన్నారు. విత్తనం కాంతి వైపు ప్రగతి వైపే పయనిస్తుందని వక్ష జాతుల ఎంపిక చాలా కీలకమని ఎంపిడిఒ తెలియజేశారు.

పంచాయతీ కార్మికురాలు వీరరాఘవకు సన్మానం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని హసన్‌బాద గ్రామంలో 25 సంవత్సరములుగా మంచినీటి ట్యాంకు నిర్వహిస్తు గ్రామానికి విశేష సేవలందిస్తున్న గాడా వీరరాఘవను ఘనంగా సన్మానించారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని ఆమెను సోమవారం సత్కరించారు. అదేవిధంగా ఆమెకు నిత్యావసర వస్తువులు, నగదు గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డిప్యూటీ సిఎంగా, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పవన్ కల్యాన్ పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి విశేష కషి చేస్తున్నారని అన్నారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, టిడిపి, జనసేన,ర బిజెపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

200 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి-కొత్తపేట

మండల పరిధిలోని బిల్లాకుర్రుశివారు దేగలవారిపాలెం లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని కొత్తపేట యునైటెడ్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించి సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేస్తారు ముందుగా కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు పుట్టినరోజు కేక్ కట్ చేసి మెడికల్ క్యాంపు ప్రారంభించారు. కార్యక్రమంలో బిల్లకూరు శివారు గ్రామాల జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు